బైక్ అప్పగింత

వర్ధన్నపేట, అక్టోబర్ 28: బ్యాంకు ఎదుట నిలిపిన బైక్ అపహరణకు గురికావడంతో పోలీసులు చాకచక్యంగా మంగళవారం పట్టుకున్నారు. వర్ధన్నపేటలోని ఎస్బీఐ బ్రాంచ్ ఎదుట రాజేందర్ తన ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసి బ్యాంకులోకి వెళ్లాడు. అరగంట తర్వాత వచ్చేసరికి బైక్ కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఎస్సై రాజు సిబ్బందితో కలిసి రహదారిపై ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి కేవలం 15 నిమిషాల్లోనే బైక్‌ను కనుగొన్నారు. బాధితుడికి అప్పగించి బైక్‌ను ఎత్తుకెళ్లిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఖిలావరంగల్, అక్టోబర్ 29: రైలు ప్రమాదంలో ప్రయాణికుడు గాయపడినట్లు మంగళవారం రైల్వే పోలీసులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలోని కంబంతేని జిల్లా మధుమహాలింగం వీధికి చెందిన సుధాకర్ రామగుండం నుంచి దిండగల్ జంక్షన్‌కు మధురై ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్నాడు. రైలు వరంగల్ మొదటి ప్లాట్‌ఫాంపై ఆగిన తర్వాత తాగునీటి కోసం ప్లాట్‌ఫాంపైకి వెళ్లాడు. వాటర్ బాటిల్ కొనుగోలు చేస్తున్న క్రమంలో రైలు బయల్దేరింది. అతడు పరుగెత్తి రైలు ఎక్కుతుండగా ప్లాట్‌ఫాం, ఫుట్‌బోర్డు మధ్యలో పడిపోయాడు. జీఆర్పీ కానిస్టేబుల్ రైలును నిలిపి గాయపడిన అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

అన్నావదినపై కత్తితో దాడి

గిర్మాజీపేట, అక్టోబర్ 29: ఇంటిస్థలం విషయంలో అన్నావదినపై తమ్ముడు కత్తితో దాడి చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. దేశాయిపేటకు చెందిన సామర్ల అశోక్, కిశోర్ అన్నదమ్ములు. ఇంటి స్థలం పంపకం విషయంలో వీరి మధ్య చాలా రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం వీరిమధ్య ఘర్షణ తీవ్రరూపం దాల్చి కిశోర్ తన అన్న అశోక్, వదిన మమతపై కత్తితో దాడి చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తపై కేసు

గీసుగొండ, అక్టోబర్ 29: దసరా, దీపావళి సందర్భంగా మనుగొండలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు. సోమవారం రాత్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎంబాడి మహేందర్ ఫ్లెక్సీని చించాడు. మంగళవారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కందికొండ రాజు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

కారు ఢీకొని ఒకరికి గాయాలు

గీసుగొండ, అక్టోబర్ 29: గంగదేవిపల్లి స్టేజీ వద్ద కారు ఢీకొని ఒకరు గాయపడినట్లు సీఐ మహేందర్ తెలిపారు. చెన్నారావుపేట మండలం అక్కలచెడ గ్రామానికి చెందిన జాటోత్ రవికుమార్ బైక్‌పై నర్సంపేట వైపు నుంచి వరంగల్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో వరంగల్ నుంచి వస్తున్న కారు బైక్‌ను ఎదురుగా ఢీకొట్టింది. దీంతో రవికుమార్ కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ ద్వారా ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **CHANDRAMATHI DEVI IDULAPURAM** (Old Name), W/o **BOLLOJU VENKATESHWARLU** My name changed as **PAVANI CHANDRAMATHI DEVI BOLLOJU** (New Name) W/o **BOLLOJU VENKATESHWARLU** and R/o H.No. 6-8-76, Brahmanawada, Hanamkonda, Hanumakonda Dist., TG., India, and solemnly declare.

CHANGE OF NAME

★I, **MAJAHAR SULTHANA W/o SHAIK RASHEED NAWAZ** H.No: 11-23-113, Tilak Road, L.B. Nagar, Warangal, Warangal Dist Pin-506002. TG, Here by declare that. I have changed my name **MAZHAR SULTHANA** and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తబుస్సమ్‌కు స్వీట్ తినిపిస్తున్న నరేందర్

నేటి సంబురాల్లో పార్టీ శ్రేణులు పాల్గొనాలి

గిర్మాజీపేట, అక్టోబర్ 29: 'విద్యుత్ చార్జీలు పెంచొద్దని ఈఆర్‌సీ చైర్మన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం వినతిపత్రం ఇచాం. దీంతో రూ. 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించాం. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు శివనగర్‌లోని తన ఇంటి వద్ద నిర్వహించే సంబురాల్లో బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి' అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. అనంతరం 41వ డివిజన్ మైనారిటీ నాయకుడు ఎండీ అలీ కుమార్తె అజ్మేరి తబుస్సమ్ పుట్టినరోజు సందర్భంగా నరేందర్ కేక్ కట్‌చేసి చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల తనిఖీ

మెడికల్ షాపును తనిఖీ చేస్తున్న అరవింద్

నల్లబెల్లి, అక్టోబర్ 29: మండలకేంద్రంలోని మెడికల్ షాపులను మంగళవారం జిల్లాల ఔషధ నియంత్రణ అధికారి అరవింద్ తనిఖీ చేశారు. అయితే, అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలకేంద్రంలో ఎవరు అర్హులో ఔషధ నియంత్రణ అధికారి తేల్చకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి, అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే అమ్మాయాలకు అలవాటు పడితే నిరుపేదల పరిస్థితి ఏమటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ తనిఖీల్లో భూపాలపల్లి, జనగామ, హనుమకొండ జిల్లాలకు చెందిన ఔషధ నియంత్రణ అధికారులు బాలకృష్ణ, పావని, కిరణ్ కుమార్ బృందం పాల్గొంది.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీపాల్‌రెడ్డి

ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం

రాయపర్తి, అక్టోబర్ 29: విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయంగా ఉంటుందని టీఎస్ పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పెర్కవేడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పున్నం అంజయ్య-సుజాత ఉద్యోగ విరమణ అభినందన సభ హెచ్ఎం రుద్రోజు సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీపాల్‌రెడ్డి హాజరై అంజయ్య-సుజాత దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, అబ్దుల్ గఫార్, ఎంఈవో సోముల రంగయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు ఆవుల రవీందర్, గాదె ప్రవీణ్‌రెడ్డి, సంఘం ప్రతినిధులు కటకం రఘు, ప్రసాద్‌రావు, సమ్మారెడ్డి, శోభారాణి, ప్రమోద్‌కుమార్, మల్లేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థిని ఇంటికి పంపించారని.. సోషల్ మీడియాలో చక్కర్లు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: విద్యార్థి జుట్టు పెంచుకున్నాడని స్కూల్ నుంచి ఇంటికి పంపించినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఘటన మంగళవారం వరంగల్ దేశాయిపేట ఉన్నత పాఠశాలలో జరిగింది. 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మొక్కు కోసం జుట్టు పెంచుకుని రోజూ పాఠశాలకు వస్తున్నాడు. ఇన్‌చార్జి హెచ్ఎం విద్యార్థిని చూసి జుట్టు పెంచుకుని స్కూల్ రావద్దంటూ మందలించాడు. అయితే, విద్యార్థిని స్కూల్ నుంచి ఇంటికి వెళ్లాగొట్టారని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ విషయమై టీచర్లను వివరణ కోరగా.. జుట్టు తీసుకుని రావాలని ప్రార్థనా సమయంలో చెప్పామని, మొక్కు ఉన్న విషయం తమకు తెలియదన్నారు.

శాంతినగర్‌లో పటాకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

భారీగా పటాకులు స్వాధీనం

ఖిలావరంగల్, అక్టోబర్ 29: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతినగర్‌లో మంగళవారం తనిఖీలు నిర్వహించి భారీగా పటాకులను స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. శాంతినగర్‌లో అక్రమంగా పటాకులు నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్ రాజు, ఎస్సై భానుప్రకాశ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సాకరాశికుంటకు చెందిన మంచాల లక్ష్మీప్రసన్న, మంచాల శ్రీరామన్‌నారాయణ నిల్వ చేసిన రూ. 47,65,775 విలువైన పటాకులను స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ వెల్లడించారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న వినయ్

జాతీయస్థాయి సెమినార్‌కు వినయ్

గిర్మాజీపేట, అక్టోబర్ 29: హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్‌టీలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో లింగాపురం జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి బూర వినయ్ రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపిక కావడంపై డీఈవో జ్ఞానేశ్వర్, డీఎస్‌వో డాక్టర్ కట్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 26న ముంబైలోని నెహ్రూ సైన్స్ సెంటర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి సెమినార్‌లో వినయ్ పాల్గొంటాడని పేర్కొన్నారు. వినయ్‌కి రూ. 2 వేల నగదు, ప్రశంసా పత్రాన్ని ఎస్సీఈఆర్‌టీ ప్రతినిధులు అందించారు.

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకట్రాములు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా కొత్తవాడకు చెందిన తాటిపాముల వెంకట్రాములు మరోసారి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో సోమవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి.చిరంజీవు సమక్షంలో రెండోసారి వెంకట్రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

- పార్కింగ్ స్థలాలను గుర్తించాలి
- మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- రద్దీ ప్రదేశాల్లో డబుల్ స్టిక్స్ ఏర్పాటు చేయాలి
- సమీక్షలో కలెక్టర్ సత్య శారద

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, అక్టోబర్ 29: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్‌ను ప్రమాద రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్లలో చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాల నివారణపై పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణాల్లో సరైన పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపై వాహనాలు నిలుపుతున్నారని చెప్పారు. మున్సిపల్ అధికారులు పార్కింగ్ స్థలాలను గుర్తించాలన్నారు. హైవేలపై స్పీడ్ బ్రేకర్లు, మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు డబుల్ స్టిక్స్‌ను ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. హైవేలపై సరైన లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్‌జోన్ డీసీసీ రవీందర్, ఆర్‌అండ్‌బీ అధికారి జితేందర్‌రెడ్డి, ఎంవీఐ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలి

సమగ్ర ఇంటిం టి సర్వేను పక్కాగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వేపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. సర్వేకు వెళ్లే ఎన్యూమరేటర్‌కు ఐడీ కార్డు జారీ చేస్తామన్నారు. రోజూ 50 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. బుధవారం సూపరవైజర్లు, తహసీల్దార్లు, జిల్లాస్థాయి అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు. ఫార్మాటిక్‌కు అనుగుణంగా సర్వేలో వివరాలు సేకరించాలన్నారు.

సెలవుల్లో వెళ్లిన కమిషనర్

వరంగల్, అక్టోబర్ 29: గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే సెలవుల్లో వెళ్లారు. దీపావళి పండుగ నేపథ్యంలో ఆమె ఈనెల 30 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు ఐదు రోజులపాటు సెలవు పెట్టారు.

మౌలిక వసతులు కల్పించాలి

వరంగల్, అక్టోబర్ 29: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన యూనిసిటీ లే అవుట్ వెంచర్‌లో మౌలిక వసతుల కల్పన త్వరగా పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె యూనిసిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వెంచర్‌లో రోడ్లు, అండ ర్ గ్రౌండ్ డ్రెయినేజీ, స్ట్రామ్‌వాటర్ డ్రెయినేజీ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని అధికారులు వివరించారు. కుడా పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు, డీఈ రఘు పాల్గొన్నారు.

డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించాలి

వరంగల్, అక్టోబర్ 29: కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలించే వాహన డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కార్పొరేషన్ ఆవరణలో జన్ను ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన డ్రైవర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చెత్తతరలించే వాహనడ్రైవర్లకు రూ. 20,500 వేతనం చెల్లించాలని కోరారు.

డప్పు కళాకారుడికి సన్మానం

పర్వతగిరి, అక్టోబర్ 29: జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ వరంగల్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఓరుగల్లు జానపద స్వరాల జల్లు గాన గంధర్వులు కునమాల శంకర్ (వరంగల్ శంకరన్న), దీకొండ సారంగపాణి యాదిలో కళాకారులను సన్మానించారు. చౌటపెల్లికి చెందిన జానపద ఉద్యమ సామాజిక చైతన్య గీతాల గాయకుడు, రచయిత, డప్పు కళాకారుడు గౌరారపు యుగేంధర్‌కు హనుమకొండలోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు.

గర్భిణులకు ఆరోగ్య సూచనలు చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 29: గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యపరంగా సూచనలు అందిస్తూ తగిన పోషకాహారం తీసుకునేలా సిబ్బంది పర్యవేక్షించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, 8 ప్రాణంతక వ్యాధుల నుంచి రక్షించే టీకాలపై ఆశ కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీఆర్వో

ఖిలావరంగల్, అక్టోబర్ 29: జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి మంగళవారం కలెక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్క అందజేశారు.

రైతులకు అవగాహన

కాశీబుగ్గ, అక్టోబర్ 29: వరంగల్ లక్ష్మీపురంలోని చాంబర్ ఆఫ్ కార్యాలయంలో మంగళవారం ఆదివాసీ ఫార్మ్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ స్పైస్ బోర్డు రీజినల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చాంబర్ అధ్యక్షుడే బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మిర్చి సాగులో హానికర పురుగుల మందులు వాడొద్దన్నారు. కార్యక్రమంలో చిల్లీస్ సెక్షన్ అధ్యక్షుడు రాజేశ్ డి. కరాణి, ఆదివాసీ ఫార్మ్ ప్రొడ్యూస్ రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో

నర్సంపేట, అక్టోబర్ 29: నర్సంపేట ఆర్డీవోగా ఉమారాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఉమారాణి ఎమ్మెల్యే మాధవరెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉమారాణి గతంలో నర్సంపేటలో తహసీల్దార్‌గా పని చేశారు.

పైపులైన్‌కు మరమ్మతులు

నమస్తే కథనానికి స్పందన

ఖానాపురం, అక్టోబర్ 29: మండలకేంద్రంలోని ఒకటో మోరీ సమీపంలో జాతీయ రహదారి పక్కన లీకైన మిషన్ భగీరథ పైపులైన్‌కు మంగళవారం అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 20న నమస్తే తెలంగాణలో మిషన్ భగీరథ పైపులైన్‌కు లీకేజీ శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మరమ్మతులు చేశారు. కార్యక్రమంలో ఏఈ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

వరంగల్‌చౌరస్తా: ధన్వంతరి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆయుర్వేద వైద్యులు

వరంగల్‌చౌరస్తా/వర్ధన్నపేట/రాయపర్తి, అక్టోబర్ 29: వరంగల్ అనంతలక్ష్మి ఆయుర్వేద వైద్యశాల, కళాశాలలో ఆయుర్వేద వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ధన్వంతరి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ ఆధ్వర్యంలో ధన్వంతరి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో సామాజిక కార్యకర్త బంకా మాణిక్యరావు ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. రాయపర్తిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్‌సరీ-సన్నూరు, రాయపర్తి సంయుక్తంగా ధన్వంతరి ఉత్సవాలు నిర్వహించాయి. మండల ఆయూష్ వైద్యాధికారి గజవెల్లి ఉషారాణి విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

ఎమ్మెల్యే దొంతి

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 29: మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని 11 గ్రామల మహిళా స్వయం సహాయక సంఘాలకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో రూ. 5.50 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం చెక్కును లబ్ధిదారులకు దొంతి అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకుల సహకారంతో తీసుకునే వడ్డీలేని రుణాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మహిళా సంఘాల సభ్యులకు ఆయన సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో అడిషనల్ డైరెక్టర్, ఎంపీడీవో, మండల సమాఖ్య అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు



మల్లయ్య దంపతులను సన్మానిస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్

ఖానాపురం/గీసుగొండ, అక్టోబర్ 29: ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తహసీల్దార్ కిరణ్‌కుమార్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించి ఈ నెల 31 ఉద్యోగ విరమణ పొందనున్న మల్లయ్యకు మంగళవారం కార్యాలయ ఆవరణలో తోటి ఉద్యోగులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మల్లయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీటీ రాజారేణుక, ఆర్ఐ సత్యనారాయణ, స్వామి, సీనియర్ అసిస్టెంట్ వంశీ చౌహాన్, జూనియర్ అసిస్టెంట్ మాచర గోవర్ధన్, మాధవి, సుధాకర్, రికార్డ్ అసిస్టెంట్లు స్వామి, ఐలేశ్, రవి, అటెండర్ కొమురయ్య పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జడ్పీహెచ్ఎస్‌లో పీఈటీగా పని చేస్తున్న వజ్ర ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో, హెచ్ఎం సాంబయ్య, ఉపాధ్యాయులు కుమారస్వామి, రవీందర్ వజ్రను సత్కరించారు.

కదిలొచ్చిన అధికార యంత్రాంగం

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

విద్యుత్ మోటర్ పనితీరును పరిశీలిస్తున్న అధికారులు

రాయపర్తి, అక్టోబర్ 29: మండలకేంద్ర పరిధిలోని కేసీఆర్ కాలనీ (డబుల్ బెడ్‌రూం గృహాల సముదాయం)కి అధికార యంత్రాంగం మంగళవారం కదిలొచ్చింది. కేసీఆర్ కాలనీలో 'తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు' శీర్షికన నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కాలనీకి చేరుకొని నీటి ఎద్దడిపై చర్చించారు. గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంట్రా ఏఈ ఎన్నకూస అనూష, మిషన్ భగీరథ ఏఈ సీహెచ్ నిశాంక్, కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్, కారోబార్ కారుపోతుల రాంచంద్రయ్య నీటి సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని గుర్తించారు. బోరు విద్యుత్ మోటర్‌కు కరెంట్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినట్లు గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన నమస్తే తెలంగాణకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: ప్రస్తుత పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాల కోసం విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్‌రావు అన్నారు. కెరీర్ అండ్ ప్లేస్మెంట్ సెల్, శ్రీధర్ కాలేజీ కాంపిటీటివ్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై మంగళవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా సాంకేతిక కోర్సులతోపాటు సంప్రదాయ బీఎస్సీ, బీకాం, బీఏ కోర్సులు చదువుతూ సాఫ్ట్‌స్కిల్స్ పెంచుకోవాని సూచించారు. కార్యక్రమంలో అకాడమీ సభ్యుడు జీవన్, కేరీర్ అండ్ ప్లేస్మెంట్ సమన్వయకులు ఎస్.అనిల్‌కుమార్, వైఎస్ ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి, సహాయ ఆచార్యులు వరప్రసాద్‌రావు, కెప్టెన్ పి.సతీశ్‌కుమార్, హరిబాబు, రాజేశ్, ఎం.అంజయ్య, అధ్యాపకులు ప్రకాశం, డాక్టర్ ఎన్.ప్రవంతి, సుమన్, రజిత, నాగరాజు, చంద్రమోహన్, ప్రేమ్‌కుమార్, డాక్టర్ జయంతి, జ్యోతి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు నరకాసుర వధ

- రంగలీలా మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- సిద్ధమైన 58 అడుగుల ప్రతిమ

కరీమాబాద్, అక్టోబర్ 29: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని నరకాసుర వధకు ఉర్సు రంగలీలా మైదానం వేదిక కానుంది. ఈ మేరకు బుధవారం సాయంత్రం కార్యక్రమం నిర్వహించేందుకు నరకాసురవధ ఉత్సవ కమి